# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

**(UGC - AUTONOMOUS)**

**Report on**

**One day Guest Lecture "IEEE- A Stepping Stone to Success"**

**Organized byIEEE – MITS Chapter**

**Under TEQIP - II**

**23 January 2017**






***Report Submitted by:*** **Dr Paruchuri Chandra Babu Naidu, IEEE-MITS Chapter Co-ordinator & Mr J N Swaminathan, ECE Department IEEE Co-Ordinator & Dr V C Bharathi, CSE Department IEEE Co-Ordinator.**

IEEE-MITS organized a Guest Lecture on "IEEE-A STEPPING STONE TO SUCCESS" on 23rd January 2017, under TEQIP-II. The program was started through the welcome speech IEEE- MITS Chapter Chairman, Dr Paruchuri Chandra Babu Naidu, Department of EEE, MITS and Dr Gautham Narayanan, Department of ECE briefed about the Chief Guest Dr Ramalatha Marimuthu, Chair Person, Educational Society, IEEE Madras Section, and requested her to start the guest lecture. The Chief Guest briefed about the history of IEEE society and its administrative structure. Then she explained about the various opportunities in IEEE student membership and various advantages of IEEE local chapters. She shared many important news like, opportunity for student projects, funding through IEEE, voluntary activity for various societies in IEEE, IEEE colabration, opportunity for students to publish their project work in IEEE journals, Job, higher education and research through IEEE.

The Guest lecture went on for almost one and half hours. After the lecture, students of 2nd and 3rd B.Tech of various departments interacted with the Chief Guest. IEEE Coordinators of all the departments, faculty members and 120 students participated in this guest lecture.

**Paper Clips:**



పరిశోధనల్లో రాణిస్తే

**విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు**

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రామలత మారిపత్తు

**కురబలకోట:** విద్యార్థులు పరిశోధన రంగాల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తును సాధించవచ్చునని ఐఈఈఈ ఎడ్యుకేషన్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ రామలత మారిపత్తు పేర్కొన్నారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో తృతీయ, ఫైనలియర్ విద్యార్థులకు ఏ స్టెపింగ్ స్టోన్ టు సక్సస్ అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఐఈఈఈ నందు తమ పేర్లను నమోదుచేయించుకోవాలన్నారు. అందులో పరిశోధనా పత్రాలను ముద్రించే స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు తమలోని సామర్థ్యాలను సాంకేతికంగా ప్రదర్శించి పరిశోధనల్లో రాణించాలన్నారు. విద్యార్థులు దేశాభివృద్ధికి దోహదపడే పరిశోధనలు చేపట్టాలన్నారు. ఈకార్య క్రమంలోప్రిన్సిపాల్ యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 24 January 2017
epaper.andhrajyothy.com//c/16320284



**పరిశోధనలతోనే దేశాభివృద్ధి**

**కురబలకోట, న్యూస్‌టుడే:** పరిశోధనలతోనే దేశాభివృద్ధి సాధ్యమని చెన్నైకి చెందిన ఐఈఈఈ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ రామలత మారిమత్తు అన్నారు. మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ద్వితీయ, తృతీయ సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థులకు సోమవారం అతిథి ఉపన్యాసం నిర్వహించారు. కార్యక్రమానికి రిసోర్సు పర్సన్‌గా వ్యవహరించిన డాక్టర్ మారిమత్తు విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యలో పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. తద్వారా ప్రపంచ దేశాల్లో దేశ ఔన్నత్యాన్ని చాటడమే కాకుండా విద్యార్థి పురోభివృద్ధికి మార్గం సుగమం అవుతుందన్నారు. విద్యార్థుల పరిశోధనలు, పరిశోధనా పత్రాలను ఐఈఈఈలో ప్రచురితం చేసుకోవాలని సూచించారు. ఈ జర్నల్‌లో పరిశోధనా పత్రాలు ప్రచురించిన యువతకు కంపెనీల్లో ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్, డాక్టర్ చంద్రబాబునాయుడు, డాక్టర్ గౌతం నారాయణ, డాక్టర్ రామచంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

**(UGC - AUTONOMOUS)**

## మిట్స్‌లో ఏ స్టెపింగ్ స్టోన్ టు సక్సెస్ అంశంపై గెస్ట్ లెక్చర్



గెస్ట్ లెక్చర్‌లో ఉపన్యసిస్తున్న డా॥ హేమలతమూరిమత్తు

**కురబలకోట జనవరి 23 (కెఎన్ఎన్)** మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ మరియు నాల్గవ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఐఈఈఈ - ఏ స్టెపింగ్ స్టోన్ టు సక్సెస్ అను అంశంపై సోమవారం గెస్ట్ లెక్చర్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రీసోర్స్ పర్సన్‌గా చెన్నైలోని ఐఈఈఈ మద్రాస్ సెక్షన్ ఎడ్యుకేషన్ సొసైటి చైర్‌పర్సన్ డాక్టర్ హేమలతమూరిమత్తు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఐఈఈఈ నందు వారి పేరును నమోదు చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు తమ పరిశోదన పత్రాలను అందులో ముద్రించినట్లు యితే వారి కెరీర్ పరంగా ఏ సంస్థలోనైనా సులభంగా ఉద్యోగాలు సంపాదించుకొనే అవకాశం ఉందని అన్నారు. అంతే కాకుండా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థి వారి ఆలోచనలను సాంకేతిక పరంగా మెరుగు పరచుకొని ఐఈఈఈ ఫార్మట్‌లో పొందురచి ఉజ్వల భవిష్యత్‌ను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మిట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్, ఐఈఈఈ చాప్టర్ కో - ఆర్డినేటర్ డాక్టర్ చంద్రబాబు నాయుడు, డాక్టర్ గౌతం నారాయణ, ఐఐఐసి డీన్ డాక్టర్ రామప్రసాద్‌రావ్ పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Tue, 24 January 2017
epaper.prabhanews.com//c/16320358